# టిడిపితోనే దళితులకు పెద్దపీట



ఎన్టీఆర్ విగ్రహంకు పూలమాల వేస్తున్న దళిత నాయకులు

డి.హిరేహాళ్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త : తెలుగుదేశం పాలనలోనే దళిత సామాజిక వర్గంకు పెద్దపీట వేయడం జరిగిందని వారిని అన్ని రంగాలందు అభివృద్ధికి తెదేపా ప్రోత్స హించిందని



కేక్‌కట్ చేస్తున్న తెదేపా నాయకులు

దళితులకు అండగా నిలచిన పార్టీ టిడిపి అని ఉమ్మడి జిల్లాల తెదేపా ఉపాధ్యక్షుడు నాగవల్లి వెంకటేశప్ప తెలిపారు. గురువారం తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పుట్టిన రోజును పురస్కరించుకుని డి.హిరేహాళ్ మండల కేంద్రంలో ఆయన తెదేపా ఎంపీటీసీ మొండి మల్లికార్జున ఆ పార్టీ సీనియర్ నాయకులతో కలసి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఎన్టీఆర్ విగ్రహం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంకు చెందిన దళిత నాయకులతో కాడసిద్దప్ప తదితరులతో కలసి ముందుగా ఎన్టీఆర్ విగ్రహంకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ వైస్ సర్పంచు ఆంజనేయులు, సుగ్గులప్ప, వన్నూరప్ప తదితరులతో కలసి కేక్ కట్‌చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో నాగవల్లి మాట్లాడుతూ దళితులను పొట్టన పెట్టుకున్న పార్టీ వైకాపా అయితే అక్కున చేర్చుకున్న పార్టీ తేదాపా అని రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయిన తరువాత పలువురు దళితులను ఊచకోతకోసి వారి కుటంబాలను అల్లకల్లోలం చేసిన నిర్వాకం మీదికాదా అనిప్రశ్నించారు. కరోన సమయంలో దళిత డాక్టర్ మాస్కులు అడిగితే ప్రశ్నించాడన్న నెపంతో చంపేశారని, ఎంఎల్సీ అనంతబాబు దళతి డ్రైవర్ శుబ్రమణ్యం ను చంపి డోర్‌డెలివరి చేయలేదా అని ఆయన ప్రశించారు. డాక్టర్ సుధారాణి, డాక్టర్ అచ్చన్న ఇలా ఎంతో మంది దళితులను నిర్దాక్షిణ్యంగా దాడులు, హత్యలు జరిగినా సిఎం స్పందన లేదని ఇది ప్రభుత్వ తప్పిదం కదా అని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వ పెద్దలను నిలదీశారు. అనంతరం చెర్లోపల్లి ఎంపీటీసీ మాట్లాడుతూ విదేశీ విద్యకు దూరం చేసిన దుర్మార్గమైన ప్రభుత్వం వైకాపా అని దళితుల కార్పొరేషన్ నిధులు లూటీచేసి ఆ సామాజికవర్గాన్ని ఆర్థికంగా దెబ్బతీసిన ఘనత జగన్‌రెడ్డి ప్రభుత్వం కాదా అని ఆయన విమర్శించారు. తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా దళతుల అభివృద్ధి కోసం దళితతేజం, అంబేద్కర్ స్మృతి, దళత చైతన్య రథం లాంటివి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధికి బాటలు వేసింది తెదేపా అని ఆయన తెలిపారు. దళతులను అన్నిరంగాలందు నిర్వీర్యం చేసిన వైకాపా ప్రభుత్వం దళితుల గురించి మాట్లాడే నైతికత కోల్పోయిందని అందుకే దళితులు తిరిగి తేదేపాను ఆదరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీరాములు, శంకరప్ప, మల్లికార్జునగౌడ్, తిప్పేస్వామి, కనిగిరివన్నూరు స్వామి, బించి బసప్ప, తాయప్ప, బీబీఆర్, రాజశేఖర్, గోపాల్, వెంకటేశులు, మల్లికార్జున, దురగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయం ఎదుట మార్కెట్ యార్డు చైర్మన్ నాగలక్ష్మి భర్త బిక్కి హరి ఆత్మహత్య యత్నం



ఆత్మహత్య యత్నం చేస్తున్న మార్కెట్‌యార్డు చైర్మన్ నాగలక్ష్మి భర్త బిక్కి హరి

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : పట్టణంలోని తహశీల్దారు ఆఫీస్ వద్ద వైఎస్ ఆర్ సిపి నేత మార్కెట్‌యార్డు చైర్మన్ నాగలక్ష్మి భర్త బిక్కి హరి, పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నం చేశారు. పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్ వద్ద చూసిన పోలీసులు వెంటనే అక్కడకు పరిగెత్తుకెళ్లి, పెట్రోల్ బాటిల్ తీసుకుని అతనిని రక్షించారు. వైఎస్ఆర్‌సిపి నేత బిక్కి హరికి చెందిన భూమిని, సర్వేయర్, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది కక్షకట్టే భూమిని కొలుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు ఉన్న వారి భూములే అత్యవసరంగా కొలిచే సర్వేయర్లు, వారి వద్ద ఏమి తీసుకుని కొలుస్తున్నారు అని పేద ప్రజల భూములయితే ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు న్యాయం చేయండి సర్వేయర్లను వెంటనే తొలగించాలన్నారు. తమ భూమిని కొంత మంది ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, దీనికి సర్వేయర్లు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది సహకరిస్తున్న కారణంగానే తాను ఈ పని చేసినట్లు ఆయన తెలిపారు.

## ఖైరేవు-2 గ్రామ సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడిఓ



గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

శెట్టూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఖైరేవు-2 గ్రామ సచివాలయంను ఎంపిడిఓ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, మూమెంట్ రిజిస్ట్రార్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె తెలియజేస్తూ.. ఉదయం 10 గంటలలోగా అందరూ హాజరు తప్పనిసరిగా వేయాలి, సచివాలయంకు అందరూ యూనిఫామ్‌తోనే విధులకు హాజరు కావాలి, సచివాలయంలో రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలి, 3 నుంచి 5 గంటల వరకు ప్రతి రోజు నిర్వహించే స్పందనకు ప్రతి అధికారి సచివాలయంలో అందుబాటులో ఉండాలి, సచివాలయంలో సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి, సచివాలయంలో ప్రతి రోజు 15 సర్వీసులు కచ్చితంగా చేయాలి తదితరాలను తెలియజేశారు.

## విద్యార్థులకు నోటు పుస్తాకాలు వితరణ



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త : దాతలచే 100 మంది విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరంకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. గురువారం డి.హిరేహాళ్ మండలం హొస గుడ్డం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి అధ్యక్షతన మూడు, నాలుగు, ఐదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. గుత్తి లైయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు దివంగత డాక్టర్ ఎల్.వి.కృష్ణారెడ్డి జయంతిని పురస్కరించుకుని వారి సతీమణి ఎల్.రాధ, కుమారుడు డాక్టర్ ఎల్వి మధుసూదన్‌రెడ్డి సహకారంతో నోటు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. వారు నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు చేయూతనిస్తూ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు తదితర విద్యాసామాగ్రి అందించడం జరిగిందని ఆ పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విద్యాకమిటి అధ్యక్షులు ఉమేష్, ఉపాధ్యా బృందం అస్వత్తప్ప, వాణిశ్రీ, పార్వతీ, వరలక్ష్మి, విజయశాంతి, సునీత, గాయిత్రి, గీత పాల్గొన్నారు.

# విద్యార్థులకు గ్లాసులు పంపిణీ



గ్లాసులు అందుకున్న విద్యార్థులు

డి.హిరేహాళ్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త : రాగిజావ తాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన గ్లాసులను విద్యార్థులకు ఉపాధ్యాయులు వైకాపా నాయకులతో కలసి పంపిణీ చేశారు. గురువారం డి.హిరేహాళ్ మండలం పులకుర్తి ప్రథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జి.మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకుడు చంద్రశేఖర్ తదితరులు గ్లాసులు విద్యార్థులకు అందించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరుముద్దలో బాగంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జగనన్న రాగిజావ ప్రవేశపెట్టడం జరిగిందని రాగిజావ తాగేందుకు విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేయడం జరిగిందని ఉపాధ్యాయులు, నాయకులు తెలిపారు.

## గురుకులాల్లో ప్రవేశానికి ఈ నేల 23న రాతపరిక్షలు ప్రిన్సిఫాల్ సత్యవతమ్మ

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 20 ప్రభాతవార్త, : గురుకులాల్లో ప్రవేశానికి ఈ నెల23న రాతపరిక్షలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సి ఫాల్ సత్యావతమ్మ తెలిపారు. అంబెద్కర్ గురుకులంలో 5వ తరగతి,ఇంటర్‌మీడియట్ ప్రవేశానికి ధరకాస్తు చేసుకొన్న విద్యార్థులు ఈ నెల 23 తేదీన జరిగే పరిక్షలకు హాజరు అయ్యే విద్యార్థులు తమ హాల్‌టికేట్,అధార్‌కార్డు తీసుకొని రావాలని తెలిపారు

## కోనాపురం గ్రామంలో ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో పాల్గోన్న సర్పంచ్ వనిత

బ్రహ్మన ముద్రం ఏప్రిల్ 20 ప్రభాత వార్త, : మండలంలోని కోనాపురం గ్రామంలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు సర్పంచ్ మల్లెల వనిత అధ్యక్షతన తెదేపా నాయకులు సమక్షంలో చంద్రబాబునాయుడు చిత్రఫటానికి పాలాభిశేకం చేసిన అనంతరం కేక్‌కట్‌చేసి సంభరాలు జరుపుకొన్నారు అనంతరం సర్పంచ్, నాయకులు మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వం హంగులేతప్పా అభివృద్ది మరిచి వ్యవహరిస్తున్నారని అన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయగల శక్తి చంద్రబాబుకేవుంది -కన్వినర్ శ్రీరాములు



యన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 20 ప్రభాత వార్త, : ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రజలకు న్యాయం చేయగల శక్తి చంద్రబాబుకే వుందని కన్వినర్ శ్రీరాములు అన్నారు. తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా మండలకేంద్రంలోని యన్‌టిఆర్ కూడలినందు విగ్రహానికి పూలమాలవేసిన కేక్ కట్‌చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమర్ధవంతంగా పాలించగల శక్తి చంద్రబాబుకే వుందని తెదేపా హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులు వరద వచ్చిందని ఇప్పటి ప్రభుత్వం ప్రచారంతప్పా ఒక్క పెట్టుబడి తీసుకురాలేదని అన్నారు.అనంతరం బ్రహ్మసముద్రం క్లస్టర్‌లో 01 ఇంఛార్జి అంకే ఓబుళేషు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను చురుగ్గా చేసిన ఓబుళేశును కన్వినర్ తెదేపానాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

బెలుగుప్ప, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : మండల కేంద్రంలో తెలుగుదేం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు గురువారం రోజున ఎన్టీఆర్ విగ్రహానికి మండల కన్వీనర్ ప్రసాద్, మల్లికార్జున, తిప్పయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నారా చంద్రబాబునాయుడు 73వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వచ్చిన కార్యకర్తలకి, నాయకులకి పంచి పెట్టారు. అందులో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన సేవలను కొనియాడుతూ.. 2024 ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం కడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రాధాకృష్ణ, రాము, దామోదర్, వెంకటనాయుడు, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేషస్పందన



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చిలవంతర్యారం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎస్ఎస్‌వైవిఎన్ విద్యాలయం యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. మండల వ్యాప్తంగా కాకుండా కర్నాటక – ఆంధ్ర సరిహద్దులోని గ్రామాల నుండి దాదాపు 192 మంది వైద్యశిబిరానికి హాజరయ్యారు. హాజరైన వారికి బెంగుళూరుకు చెందిన శంకర నేత్రాలయానికి చెందిన వైద్యనిపుణులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో శస్త్రచికిత్సల కోసం 80 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా క్యాంపు నిర్వాహకులు ఎస్ఎస్‌వైవిఎన్ స్కూల్ కరస్పాండెంట్, మిథున్ టెక్నాలజీస్ అధినేత భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ బాలాజీరెడ్డి, హెచ్ఎం నరసింహారెడ్డిలు మాట్లాడుతూ పుట్టుకతోనే అంధత్వంతో బాధపడుతున్న వారికి నేటి ప్రపంచంలోని పర్యావరణ ప్రకృతి రూపాల్ని చూపించగలిగే అవకాశం కేవలం నేత్రదానంతో ముడిపడివుందని ప్రతి ఒక్కరు నేత్రదానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. తాము భవిష్యత్తులో చేపట్టే సేవా కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములై కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బందితో పాటు శంకర నేత్రాలయం వైద్యబృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న గురుకుల ప్రవేశపరీక్ష

లేపాక్షి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : మండలంలోని నాయనపల్లిక్రాస్ సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబెద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో 5వతరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈ నెల 23వతేదీన ఆదివారం ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మైలారప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతికి ఉదయం 10 నుండి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుండి 4.30 గంటల వరకు ప్రవేశపరీక్ష వుంటుందన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందే హాజరు కావాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల హాల్‌టికెట్లు మరియు పిల్లల ఆధార్‌కార్డు జిరాక్స్ తమ వెంట తెచ్చుకోవాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మాస్క్ ధరించి రావాలన్నారు. హాల్‌టికెట్ రాని పిల్లలు ఎవరైనా వుంటే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ప్రతిఒక్కరు సన్మార్గంలో నడవాలి

-కమలానందభారతీస్వామి



కమలానందభారతీస్వామితో బిజెపి నాయకులు

హిందూపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలని కమలానందభారతీ స్వామి తెలిపారు. గురువారం స్వామి పట్టణంలోని బిజెపి నాయకులు చలపతి నివాసంలో సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషుల మధ్య రోజురోజుకు దూరాలు పెరుగుతున్నాయని అడవిలో జంతువులు సైతం కలిసి వున్నప్పుడు మనుషుల మధ్య దూరాలు ఎందుకు పెరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు స్వార్థం వీడి అందరిని కలుపుగోలు తనాన్ని అలవర్చుకోవాలన్నారు. పూర్వం దేవాలయానికి సంబంధించి మాన్యం నుండే వచ్చే ఆదాయాన్ని ఊరికి పంచేవారని దేవునికి ప్రతి ఒక్కరూ సమానమేనన్నారు. దేవుడు ఎప్పుడూ మనతోనే వుంటారని మనమే దేవునికి దూరమవుతున్నామన్నారు. శ్రీకృష్ణదేవరాయలు ఎంతో అద్భుతంగా ఆలయాలను నిర్మించారని అప్పుడు కంప్యూటర్లు ఇంత పరిజ్ఞానం లేనప్పటికి అంతటి మేధస్సు కలిగిన వారు భారతీయులన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు చలపతి, ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి, 11వవార్డు కౌన్సిలర్ అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు ఛేదింపు

-నలుగురు అరెస్ట్



శవాన్ని వెలికి తీస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : హిందూపురం రూరల్ చలివెం దుల గ్రామానికి చెందిన షేక్ బాబాజాన్ (45) గత ఏడాది జనవరి 26న కనబడకుండా పోయాడు. హిందూపురం అప్‌గ్రేడ్‌పోలీసులు కేసు నమోదు చేసుకుని మిస్సింగ్ కేసును ఛేదించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. చలివెందుల గ్రామానికి చెందిన బాబాజాన్ పందుల వేట కోసం రాత్రి సమయంలో వెళ్లి కరెంట్ తీగలు తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అయితే బాబాజాన్ మృతి చెందిన విషయాన్ని బయటకు రానివ్వకుండా హరిజన కిష్టప్ప, గొల్ల శ్రీరాములు, చాకలి కిష్టప్ప, బెస్త నరేష్‌లు శవాన్ని ఆటోలో మరో ప్రాంతానికి తీసుకెళ్లి రహస్యంగా పూడ్చిపెట్టారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా కేసు నమోదు చేసుకుని ఛేదించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెలికి తీసి తహశీల్దార్ రామాంజనరెడ్డి, సిఐ కృష్ణారెడ్డిల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించారు.

## ఐపిఎల్ బెట్టింగ్ జూదరుల అరెస్ట్

లేపాక్షి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : మండలంలోని నాయనపల్లి గ్రామంలో ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న 6 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 71,500 రూపాయలను స్వాధీనం చేసుకుని 5 సెల్‌ఫోన్లు సీజ్ చేసినట్లు ఎస్ఐ మునీర్‌అహ్మద్ గురువారం తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## సచివాలయ మండల కన్వీనర్‌గా దేవగిరి రామాంజినేయులు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :



సచివాలయ మండల కన్వీనర్ దేవగిరి రామాంజినేయులు

మండల పరిధిలోని కళ్లదేవనహల్లి గ్రామానికి చెందిన దేవగిరి రామాంజినేయులు, వైఎస్ఆర్‌సిపి తరుపున సచివాలయ కన్వీనర్‌గా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి సచివాలయం మండల కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలుతెలిపారు. ఎల్లప్పుడూ పార్టీ ఆదేశాలను అమలు చేస్తానని ఎల్లవేళలా ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలక న్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపిపి యువ.పద్మ, వైస్ ఎంపిపి కందిపల్లి రమేష్, జడ్పిటిసి నీలవేణి, వైఎస్ఆర్‌సిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్.లోకేష్ వారితోపాటు ఉధ్యాన వన్నూరుస్వామి, డీలర్ కృష్ణ, దర్గా హొన్నూరు బడిగా ఉన్నోడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్నా క్యాంటీన్ మొదటి వార్షికోత్సవం

-అట్టహాసంగా నవ్యాంధ్ర నిర్మాత నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : నియోజకవర్గంలో పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో నారా చంద్రబాబునాయుడు పిలుపుతో గల ఏడాది ఆయన పుట్టిన రోజు సందర్భంగా నిత్యం వేలాది మంది వచ్చే ఆర్డిటి ఆసుపత్రి ఆవరణంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, కుమారుడు యువనాయుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి అన్నా క్యాంటీన్ ప్రారంభిచండం జరిగింది. నాటి నుంచి నేటివరకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా అన్నా క్యాంటీన్ ఆపకుండా ప్రతిరోజు వందల మందికి ఉచితంగా నాణ్యమైన భోజనం వడ్డిస్తున్నారు. నేటికీ అన్నా క్యాంటీన్ ప్రారంభించి ఏడాది పూర్తి కావడంతో మొదటి వార్షికోత్సవం కార్యక్రమం కోసం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, టీడీపీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

# అగ్నిప్రమాదాలు-నివారణోపాయాలపై అవగాహన తప్పనిసరి

- విపత్తు స్పందన, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య
- విద్యార్థులకు అవగాహన కార్యక్రమం, వర్క్‌షాప్ నిర్వహణ



అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య

ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : అగ్నిప్రమాదాలు సంభవించినపుడు వాటిని నియంత్రించడంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విపత్తు స్పందన, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య అన్నారు. ఈనెల 14వ తేది నుండి ప్రారంభమైన అగ్నిమాపకశాఖ వారోత్సవాలు గురువారం ముగిసాయి.



వర్క్‌షాపులో అగ్నిమాపక యంత్రాల పనితీరును విద్యార్థులకు వివరిస్తున్న సిబ్బంది

ఈ సందర్భంగా పట్టణంలోని విపత్తు స్పందన, అగ్నిమాపకశాఖ కార్యాలయంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం, వర్క్‌షాపు నిర్వహించగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.ఎ.అల్తాఫ్, ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ విక్రమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ పగలు రాత్రనక పనిచేస్తూ అగ్ని, ఇతరత్రా ప్రమాదాల్లో ఆస్తి, ప్రాణ నష్టాలను నివారిస్తోందని కొనియాడారు. ఎ.భీమలింగయ్య మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరిగే తీరును వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యుత్ ప్రమాదాలపై నీటిని వినియోగించరాదని, పొడి ఇసుకను మాత్రమే వాడాలని, ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినపుడు ప్రథమంగా మెయిన్ స్విచ్ ఆఫ్ చేసిన తరువాత సంబంధిత ఫైర్‌ను ఆర్పడానికి ప్రయత్నించాలన్నారు. విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లు, తీగలపై అత్యవసర పరిస్థితులలో కార్బన్ డై ఆక్సైడ్ ఎక్స్‌ట్వింగిషర్‌ను ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. గ్యాస్ సిలెండర్‌కు మంటలు చెలరేగినపుడు తక్షణం చేపట్టాల్సి చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : పట్టణంలో గురువారం టిడిపి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్‌అండ్‌బి అతిథిగృహంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జరగబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జ్ హరినాథ్‌గౌడ్, టౌన్‌బ్యాంకు అధ్యక్షులు అబ్దుల్‌జిలాన్, పార్టీ కన్వీనర్లు రవిగౌడ్, బద్రివలి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌చౌదరి, సత్యనారాయణగౌడ్, దిల్కా శీనా, టౌన్‌బ్యాంకు కిట్టా, నరేంద్రచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## 30వ తేదిన చలో రాజమండ్రి విజయవంతం చేయండి

- 13 వేల కోట్లు ఉద్యోగుల సొమ్ము దారిమళ్ళింపు
- అభద్రతా భావంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు
- ఏపి ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్రకార్యదర్శి బాబాసాహెబ్

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఏప్రిల్ 20, ప్రభాతవార్త



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి బాబాసాహెబ్



హాజరైన ఉద్యోగులు

ఉద్యోగులు తమ భవిష్యత్తు అవసరాల కోసం జీతాల నుండి దాచుకున్న సుమారు 13 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరా లకు వాడుకుం దని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం ఎపిజిఎ రాష్ట్ర కార్యదర్శి బాబా సాహెబ్ పేర్కొ న్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన రాజకీయ హామీల అమలుకు ఉద్యో గుల బకాయిల చెల్లింపులు చట్టం కోసం ఈ నెల 30న రాజమండ్రిలో నిర్వహిస్తున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి సత్యసాయిజిల్లా సెక్రెటేరియట్ మొత్తం హాజరయ్యేందుకు చైతన్య వంతం చేయుటకు గురువారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి వచ్చిన ఆయన స్థానిక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మాట్లాడారు. నెలనెలా జీతాల నుండి దాచుకున్న జి.పి. ఎఫ్‌పై స్పష్టత లేకపోవడం, ఉద్యోగ ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తోందన్నారు. 1933 నిబంధనలను అనుసరించి ఉద్యోగుల జీతాల్లో నాలు గు శాతం సొమ్మును జి.పి.ఎఫ్ రూపంలో భద్ర పరుచుకోవడం జరుగు తోందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కేవలం బ్యాంకు భాగంగానే వ్యవ హరించాల్సి ఉందన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా ఈ ఖాతాలో ఉన్న సుమారు 13 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్ళించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సగటున ఒక్కొక్క ఉద్యోగికి 2 లక్షల నుండి 3 లక్షల రూపాలయ వరకు బాకీ ఉందన్నారు. మొత్తం మీద 12 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక చెల్లింపులపై టైంషెడ్యూల్ ప్రకటించాలని, ఎపిజిఇఎ డిమాండ్ చేస్తోంద న్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల న్యాయమైన సమస్యల సాధనకు నిర్ణయాత్మకమైన ఉద్యమంవైపు అడుగువేస్తూ గవర్నర్‌ను కలవడం తప్పేమీ కాదన్నారు. ఏప్రిల్ 30న రాజమండ్రిలో ఇందుకు సంబంధించిన కార్యచరణను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ఆర్.సూర్యనారాయణ, ఆస్కార్ రావులు ప్రకటిస్తారన్నారు. ఇప్పటికే ఒక జెఎసి ఉద్యమంలో ఉన్నదని, అవసరమైతే ఐక్యఉద్యమం వైపు పోకూడదనుకుంటే ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను చెల్లించాల న్నారు. ఉద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధితో పోరాటం చేస్తామని, ఉద్యోగుల్లో ఉన్న పేరుకు తగ్గట్టుగా ఆందోళన కార్యాచరణ ప్రకటిస్తామని, విజయవంతం చేసే బాధ్యత ఉద్యోగులదే అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.వి.భాస్కర్ రెడ్డి, కార్యదర్శి కె.బాబాఫక్రొద్దీన్, కోశాధికారి నారాయణ రెడ్డి, నిర్వహక కార్యదర్శి రామచంద్రారెడ్డి, రమేష్ బాబు, అన్ని తాలూక అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు.

# తెదేపా గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి

**- వడ్డె వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు**



వెడ్డె వెంకట్ ఆధ్వర్యం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించుకుంటున్న దృశ్యం

**శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో తెదేపా గెలుపొంది అధికారంలోకి రావడం ద్వారానే అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికారత సమితి రాష్ట్ర కీన్వనర్ వడ్డె వెంకట్ పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలను అమడగూరు మండలం మహ్మదాబాద్ క్రాస్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వడ్డె వెంకట్ మాట్లాడుతూ, సామాన్య రైతుకుటుంబం నుండి వచ్చి ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రానికి 9 యేళ్ళ పాటు ముఖ్యమంత్రిగా తిరిగి విభాజిత ఆంధ్రపద్రేశ్ రాష్ట్రానికి తిరిగి తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నవ్యాంధ్రప్రదేశ్‌ను ముందుండి నడిపించి విశేష సేవలు అందించడంజరిగిందన్నారు. రాబోవు ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగురవేస్తామని, నియోజకవర్గంలో ఎలాంటి గ్రూపులు లేకుండా పార్టీ గెలుపునకు, నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకునేందుకు కలసికట్టుగా పని చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసిసెల్ మండల అధ్యక్షులు నాగరాజు, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు కిష్టప్ప, నాయకులు టైలర్ జయరాం, బూత్ కన్వీనర్ ఆనంద్, మీసం అంజి, దోనకొండ రమణ, చిలమత్తూరు వెంకటేష్, వెంకటాపురం నాగరాజు, పాలేపల్లి వెంకటేష్, ఐటిడిపి బుక్కపట్నం మండల ప్రదాన కార్యదర్శి మంజునాథ్, హరిపురం రవి తదితరులు పాల్గొన్నారు.

## స్పందించు సాయం అందించు మంచి కార్యక్రమం



విరాళాన్ని అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు

**బత్తలపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన స్పందించు, సాయం అందించు కార్యక్రమం మంచి కార్యక్రమమని సచిలయ ఉద్యోగులు కొనియాడారు. గురువారం బత్తలపల్లి 2 సచివాలయ ఉద్యోగులు డిజిటల్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్ జీవిత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కార్తీక్ తేజశ్విని, వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్‌కమార్‌రెడ్డిలు ఆర్డీటి సిఓ వెంకటేష్‌కు రూ. 3వేలు విరాళం అందజేశారు. అదేవిధంగా గంటాపురం సర్పంచు దామోదర్ సైతం రూ. 2వేలు ఆర్థిక విరాళం అందజేశారు. ఈ స్పందించు, సాయమందించు కార్యక్రమం ద్వారా సేకరించిన విరాళాలు అనాధ పిల్లల చదువుకు వినియోగిస్తారని తెలుసుకుని వారు ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో సిబిటి కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘణంగా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**బత్తలపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రంతో పాటు దేశ రాజకీయాలలో చక్రం తిప్పిన రాజకీయ విజనున్న నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడి జన్మధిన వేడుకలు మండలంలో ఘణంగా నిర్వహించారు. గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్ నేతృత్వంలో మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు అనంతరం స్ధానిక ఆర్డీటి ఆసుపత్రిలో చంద్రబాబు నాయుడి జన్మధినాన్ని పురష్కరించుకుని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా వుండాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు రెండు కళ్లుగా భావించి రాష్ట్రంతో పాటు ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురాగల విజనున్న నేత చంద్రబాబునాయుడు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, అమర్‌నాథ్‌చౌదరి, సురేంద్రనాయుడు, చల్లా శ్రీనివాసులు, సుబ్బరాయుడు, రవి, నెట్టెం అశోక్, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చిదంబరరెడ్డి, నాగార్జునరెడ్డి, నాగభూషణ, బోయ శ్రీనివాసులు, నాగరాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

**పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న నాయకులకు సన్మానం**



సీనియర్ నాయకులను సన్మానిస్తున్న దృశ్యం



కేకు కట్ చేస్తున్న బి.కె.

**పెనుకొండ ఏప్రిల్20 ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శ్రీసత్యసాయి జిల్లా తెలుగు దేశంపార్టీ అద్యక్షులు బి.కె.పార్థసారథి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం బి.కె మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ఆవిర్భావించిందన్నారు. తెలుగుభాష, సంస్కృతుల అభివృద్ధితోపాటు తెలుగువాడి అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కృషి చేసిందన్నారు. దేశ ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో 1995లో నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి పార్టీని మరింత బలోపేతం చేశారన్నారు. వచ్చే ఎన్నిల్లో చంద్రబాబునాయుడునుముఖ్యంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూసైనికుల్లా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిమడుగు వెంకటరాముడు, చిన్నప్పయ్య, రొద్దం నరసింహులు,జీవిపినాయుడు, కేశవయ్య, నరహరి, సుబ్బరాయుడు, రవిశంకర్, రఘువీరాచౌదరి, మాజీ సర్పంచ్ అశ్వర్థనారాయణ, నాగరాజు, సుబ్బరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచు ఓడిన రోజు ఏడ్చారు.. గెలిచిన వారు రోజూ ఏడుస్తున్నారు

**- మాజీ మంత్రి రఘువీరారెడ్డి**

**అగళి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మైరాడ సంస్థ కార్యాలయాన్ని ఇరిగేపల్లి పంచాయితీకి సంస్థ యాజమాన్యం అప్పగించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీమంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతంఉన్న మైరాడ భవనానికి కిటికీలు, వాకిళ్లు పాడవడంతోపాటు పై భాగం కూడా పాడైందని దీనిని మరమ్మత్తు చేడానికి డబ్బులు అవసరమని అక్కడి ప్రజలతోపాటు సర్పంచు ఉండగా దీనిని మరమ్మత్తు చేయడానికి ప్రస్తుతం సర్పంచుల దగ్గర డబ్బు ఎక్కడివి వారి పంచాఇయతీ అభివృద్ధికే నిధులు సక్రమంగా రావడం లేదు. పంచాయితీ ఎన్నికల రోజు సర్పంచుగా ఓడిన వాడు ఆ ఒక్క రోజు మాత్రమే ఏడ్చారని, గెలిచిన వాడు పంచాయితీ నిధుఏలు లేక రోజూ ఏడుస్తున్నారని పంచాయితీ సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కష్టాలను సభలో మాజీ మంత్రి చెప్పారు.

## బిజెపి ప్రభుత్వం సదాశివ అభియోగాన్ని అమలు చేయడం సమంజసమే

**- బిజెపి అభ్యర్థి కృష్ణానాయక్**



నామినేషన్ వేస్తున్న బిజెపి అభ్యర్థి కృష్ణానాయక్

**పావగడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో రిజర్వేషన్ల వర్గీకరణ విషయంపై సదాశివ అభియోగాన్ని బిజెపి ప్రభుత్వం అమలు చేయడం సమంజసమేనని పావగడ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కృష్ణానాయక్ సమర్థించారు. గురువారం బిజెపి అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేసి అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. సదాశివయోగం అమలు తీరుపై స్పందించి మాట్లాడారు. రిజర్వేషన్ల వర్గీకరణ అమలుపై లంబాడిలు వయతిరేకులు కాదని ఈ ఎన్నికల్లో తమకు పూర్తిగా మద్దతు ఇస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు మా విజయానికి దోహదపడుతాయని మే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తప్పనిసరిగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తపరిచారు.

**బిజెపి రోడ్‌షోలో కనిపించని అసమ్మతి వర్గం :** పావగడ నియోజకవర్గంలో బిజెపి పార్టీలో నెలకొన్న వర్గ విభేధాలు ఇంకా క ఒనసాగుతున్నాయని గురువారం నామినేషన్ల వేసే ముందు బిజెపి స్థానిక ఆర్‌ఎంసి మార్కెట్ యార్డు నుంచి పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్‌షక్షలో అసమ్మతి వర్గం నాయకులు కనిపించకపోవడం చర్చాంశనీయంగా మారింది. మేలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అసమ్మతి వర్గం పార్టీ విజయం కోసం పని చేస్తారా అనేది తాలూకాలో రాజకీయ వర్గాల్లో చర్చాంశంగా మారింది. ఈ రోడ్ షోలో బిజెపి నాయకులు రవిశంకర్ నాయక్, డాక్టర్ జి.వెంకట్రామయ్య, డాక్టర్ చక్కెర రెడ్డి, అశోక్, నారాయణప్ప, కోటేశ్వర్‌రెడ్డి, నూర్ మహ్మద్, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## తుమకూరు జిల్లా కాంగ్రెస్ మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు జెడిఎస్‌లో చేరిక



జెడిఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పావగడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** తుమకూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు వీణా అంజన్‌కుమార్ తన అభిమానులతో కలిసి గురువారం జెడిఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప సమక్షంలో జెడిఎస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా నాయకుడిగా పని చేశారని అయినా ఆయనను సొంత పార్టీ వారే అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్నారని వాపోయారు. అంజన్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో నీటి, నిజాయితీగా నపి చేసే వారికి గుర్తింపు లేదన్నారు. సొంత పార్టీ వారే కొంత మంది నాయకులు మా ఎదుగుదలకు అడ్డు తగులుతున్నారన్నారు. నిజమైన కార్యకర్తలకు గుర్తింపు లేదన్నారు. వీరి వెంట కోళ్ల బాలాజీ, పళవల్లి నరసిహారెడ్డి, పలవల్లి గపాల, జోగన్న, నారాయణ, వైఎ.రాజేష్‌లతోపాటు మరికొంతమంది చేశారు. ఈ సందర్భంగా జెడిఎస్ పార్టీ నాయకులు బలరామిరెడ్డి, గోవిందబాబు, రాజశేఖర్, శ్రీరామ సేన రామాంజినేయులు, యూనిస్ శివకుమార్‌లు ఉన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

**అగళి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ఎంపిపి రేణుకా కామరాజు ప్రారంభించారు. ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఏఓ శ్రీనివాసరావు, ఏపిఓ శివన్న, సీనియర్ సహాయకులు రెహమాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ పనుల నిమిత్తం ఎంపిడిఓ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఎండ వేడిమిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, కనీసం కార్యాలయానికి వస్తే తాగడానికి నీళ్ల అయినా ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మాజీ ఎ మ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, కార్యకర్తలు

**మడకశిర టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా మడకశిర పట్టణంలోని అన్నా క్యాంటీన్ ముందర తేదేపా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్యకర్తలకు ప్రజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తెలుగు యువత నాయకుడు మారుతిరెడ్డి జన్మదిన వేడుకలు కూడా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, జిల్లా నిర్వహక కార్యదర్శి రాధాకృష్ణ, పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మినారాయణ, సత్యసాయి జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షులు భక్తర్, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, శ్రీనివాసులు, కల్లుమరి సర్పంచు గంగమ్మ, నాగరాజు, కార్యదర్శి పుల్లయ్యచౌదరి, మాజీ కోఆప్షన్ మెంబర్ సన్నీరప్ప, నాయీబ్రాహ్మణ అధయక్షులు రామాంజినేయులు, తెలుగు యువత నాయకులు తిమ్మరాజు, బేగార్లపల్లి రవి, మార్కెట్‌బాబు, రవీంద్రారెడ్డి, నాగరాజు, నరసింహప్ప, బుల్లెట్ శంకర్, రమేష్, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచులు, మహిళలు, యువత, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 60 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం

**ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో గురువారం ఉదయం దాడులు నిర్వహించి గ్రామానికి చెందిన యం.ఉపేంద్ర అనే వ్యక్తిని అరెస్టు చేసి అతనివద్ద నుండి 60 కర్నాటక మద్యం 90ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఉరవకొండ సీఐ బి.మారుతిరావు తెలిపారు. పట్టుబడ్డ నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారని సీఐ వివరించారు.

# నియోజకవర్గంలో ఇంటిస్థలాల కోసం భూమిని సేకరించండి

**-జిల్లా కలెక్టర్ యం.గౌతమిను కోరిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



జిల్లా కలెక్టర్ యం.గౌతమితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని కౌకుంట్ల, ఆమిద్యాల, రూపానాయక్ తండా, చాబాల గ్రామాల్లో ఇంటిస్థలాల కోసం భూ సేకరణ చేపట్టాలని ఇందుకోసం తగిన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ యం.గౌతమిను ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. గురువారం ఆయన జిల్లాకేంద్రంలో కలెక్టర్‌నుకలసి నియోజకవర్గంలోని పలు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందించారు. ఆయా గ్రామాల్లో భూమిని సేకరించి అర్హులకు ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని ఇంకా అర్హులు కొంతమంది మిగిలిపోయారన్నారు. ఇళ్లస్థలాలు, ఇంటి పట్టాలు ఇవ్వాలని వారుకోరడం జరుగుతోందన్నారు. అర్హులైనవారికి సంతృప్తస్థాయిలో ఇంటి స్థలాలు ఇవ్వడానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

**కరుట్లపల్లి గ్రామ చెరువుకట్టను వెడల్పు చేయించండి:** కూడేరు మండలం కరుట్లపల్లిలోని చెరువు కట్టను వెడల్పుచేసి బలంగా నిర్మించడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే విన్నవించారు. చెరువుకట్ట బలహీనపడి శిథిలావస్థలో ఉందని, ఈ చెరువు గ్రామ ప్రజలకు తాగునీటితోపాటు వ్యవసాయానికి కూడా ఉపయోగపడుతోందన్నారు.

**ఆర్.ఓ.ఎఫ్.ఆర్-2006 అటవీ హక్కుల చట్టం ద్వారా సాగు పట్టాలివ్వండి:** నియోజకవర్గంలోని వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాల్లోని ఎస్టీలు ఎక్కువ మంది అటవీ భూములమీద ఆధారపడి జీవిస్తున్నారని వీరందరూ భూమిలేని నిరుపేదలని వీరంతా అటవీ భూములు సాగుచేసుకొని తమ కుటుంబాలను పోషించుకొంటున్నారని వారికి ఆర్.ఓ.ఎఫ్.ఆర్-2006 అటవీ హక్కుల చట్టం ద్వారా సాగు పట్టాలివ్వాలని మాజీ ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు.

**ఉరవకొండలో నీటి నిల్వ, సరఫరాకు సంపును మంజూరు చేయండి:** ఉరవకొండ పట్టణంలో మంచినీటి నిల్వ, సరఫరా చేయడానికి 50 లక్షల రూపాయలతో సంప్‌ను నిర్మించడానికి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే విన్నవించారు. కూడేరు మండలం ఎన్.ఎం.హళ్లి గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేయడానికి పైప్‌లైన్ మంజూరు చేయాలని ఆయన కోరారు. ఆమిద్యాల, కమ్మూరు. సి.నారాయణపురం, మరుట్ల 3వ కాలనీలో ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

**70 ఎకరాలకు రైతులకు పరిహారం వెంటనే డబ్బులు చెల్లించండి:** ఆమిద్యాల-రాకెట్ల లిఫ్ట్ కింద 8వేల ఎకరాలకు నీరందించడానికి తవ్విన కాలువల కింద 70 ఎకరాలకుగాను రైతులకు వెంటనే పరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే కలెక్టర్‌ను విన్నవించారు.వెంటనే గ్రామసభ నిర్వహించి ఎకరాకు 12 లక్షల రూపాయల చొప్పున 70 ఎకరాలకు 8.4 కోట్ల రూపాయలు రైతులకు అందించాలని కోరారు.

**పీఏబీఆర్ లింక్ ఛానల్‌కు మరమ్మతులు చేయించండి:** హెచ్‌ఎల్‌సీ ప్రధాన కాలువ నుండి పీఏబీఆర్‌కు నీటిని అందించే లింక్ ఛానల్‌కు మరమ్మతులు చేయించాలని కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే కోరారు. జిల్లాలో ప్రధాన తాగు, సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పీఏబీఆర్ నుండే లింక్ ఛానల్ ద్వారా నీళ్లు వస్తున్నాయన్నారు. సమస్యలపై స్పందించిన కలెక్టర్ వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వివరించారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

**గుడిబండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహం వద్ద తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప ఆధ్వర్యంలోజాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప మాట్లాడుతూ.. అలుపెరుగని కృషివలుడు నవ్యాంధ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన రాజనీతిజ్ఞుడు నారాచంద్రబాబునాయుడు అని అలాంటి వ్యక్తిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రకాష్, షబ్బీర్, లాయర్ శివకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు భీమరాజు, లక్ష్మినరసప్ప, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, కిష్టప్ప, శ్రీకాంత్, రామాంజినేయులు, రాజేంద్ర, బూదిపల్లి జయరాం, నాచేపల్లి గంగాధర్, బాదిపల్లెప్ప, రామచంద్ర, కాంతరాజు, మాస్, నరసప్ప, నాగరాజు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీయం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**- కేక్ కటింగ్, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ**



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

**ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు గురువారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు కేక్‌ను కట్‌చేసి స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు విజినరీ కల్గిన గొప్ప నాయకుడని వచ్చే 2024 ఎన్నికల్లో ఆయన తెలుగుదేశం పార్టీను అధికారంలోకి తీసుకొచ్చి రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రై అన్నివిధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాకంతక పాలన అందిస్తూ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి, పెట్రో, డీజిల్‌పై పన్నులు వసూళు చేస్తూ, కరెంటు, ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి ప్రజల నడ్డివిరుస్తోందని ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ, వైస్ ఎంపీపీ పి.రాజేష్, నాయకులు యర్రగుంట్ల వెంకటేష్, ప్యారం కేశవానంద, పాల గోవిందు, కొంకా సిద్దప్ప, ఆమిద్యాల ఆనంద్, చంద్రశేఖర్, ఓబయ్య, ఖాదర్‌బాషా, నరసింహులు, శంకర సుదర్శన్, నిమ్మల ప్రసాద్, తాజుద్దీన్, వరప్రసాద్, నాగేశ్వరరావు, సుంకన్న, ఈడిగ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## 30 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

**రామగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలోని రామగిరిలో సమీపంలోని పాత పోలీస్‌స్టేషన్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పీడిఎస్ బియ్యాన్ని గురువారం పట్టుకున్నట్లు ఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు తెలిపారు. అనంతపురంకు చెందిన చాకలి ముత్యాలు, జోగి వెంకటరాముడు చౌకధాన్యపు డిపో బియ్యాన్ని తరలిస్తూ పట్టుపడ్డారని ఎస్‌ఐ తెలిపారు. వీరి వద్ద నుంచి 45 కెజిలుగల 30 బస్తాలు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటిని సిఎస్‌డిటి కవిత అప్పగించి సీజ్ చేసి వీటిపై కేసు నమోదు చేశారు.

# పెన్నహోబిళ క్షేత్రంలో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**-ఎస్.ఆర్.సీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థ నిర్మిస్తోందన్న ఈఓ**



పెన్నహోబిళ క్షేత్రంలో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి ప్రధాన ఆలయం చుట్టూ మాడవీధులు, ఉరవకొండ నుండి దేవాలయానికి వచ్చే ప్రధాన రహదారి నుండి అనంతపురం ప్రధాన రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ 2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం జరగనుండగా ఎస్.ఆర్.సీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థ ఛైర్మెన్ అమిలినేని సురేంద్రబాబు తమ సొంత నిధులు దాదాపు 1.5 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు వేయిస్తున్నారని వివరించారు. తాము అడిగిన వెంటనే స్పందించినందుకు ఈఓ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా రోడ్డు పనులు భూమిపూజ అనంతరం యుద్ధప్రాతిపదికన ప్రారంభమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.సీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థ ప్రతినిధి దేవినేని అవినాష్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ భూమి ఆక్రమణపై సర్వే



సర్వేకు వచ్చిన అధికారులు, పోలీసులు, కమిటీ సభ్యులు

**రామగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలో ప్రసిద్ధి గాంచిన మ ఉత్యాలమ్మ ఆలయానికి సంబంధించిన 11.50 ఎకరాల భూమిలో ఆక్రమణలు జరిగాయని పోలీసులకు ఈఓ ఫిర్యాదు చేశారు. దీనిపై రామగిరి ఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు తహశీల్దారు నారాయణస్వామి, ఈఓ, ఆలయ చైర్మన్, ఆలయ కమిటీ పాత, కొత్త సభ్యులు, గ్రామ పెద్దలు సమక్షంలో భూమిని సర్వే చేయించారు. ఎక్కడైనా చిన్నచిన్న ఆక్రమణలు ఉంటే వాటిని తొలగించుకోవాలని అధికారులు ఆదేశించారు. ఆలయ భూమి ఆక్రమణలు జరిగితే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

**రామగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరి సమక్షంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు రామగిరి పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో మాజీ జడ్పిటిసి రామ్మూర్తినాయుడు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రంగయ్య, రామగిరి మండల ప్రధాన కార్యదర్శి మారుతిప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎల్ శ్రీధర్‌నాయుడు, మండల ఉపాధ్యక్షులు ఆంజినేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటరాముడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డి.పోతన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు పేపర్ శీన, టిఎన్‌టియు అధ్యక్షులు విశ్వనాథ్, రైతు అధ్యక్షులు అక్కులప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా, దాదు గుర్రం శీనా, మాజీ సర్పంచు శీనా, ఎంపిటిసి శ్రీనివాసులు, కుంటిమద్ది అక్కులప్ప, రఘురాములు, చిత్రంజన్, పోలేపల్లి వెంకటరాముడు, నారాయణ, రామగిరి గంగిరెడ్డి, దుర్గప్ప, కరిదేవ్ అశోక్, వెంకటేష్, పరిటాల యూత్ చంద్ర, తరుణ్ మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వాహనాలు వేలం

**కనగానపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** నేడు శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు ఏడు మోటారు సైకిళ్లు, ఒక ఆటో, ఒక కారు ఉన్నాయని వాటిని ప్రజల సమక్షంలో బహిరంగ వేలం వేయబడుతుందని వేలంలో పాల్గొనే వారు 3వేల రూపాయలు డిపాజిట్‌తోపాటు ఆధార్‌కార్డు జిరాక్స్ వెంట తీసుకుని రావాలని ఎస్సై హనుమంతరెడ్డి తెలిపారు.

## రంజాన్ తోఫా పంపిణీ



రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని 17వవార్డులో గురువారం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర వస్తువులతో కూడిన తోఫాలను మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డిలు పంపిణీ చేశారు. వైకాపా నాయకులు గ్రానైట్ శివ సహకారంతో 150 కుటుంబాలకు తోఫా అందచేశారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ దస్తగిరి, సచివాలయం కన్వీనర్ రంగస్వామి, సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్ రమణ, నాయకులు బేడల వెంకటరాముడు, అన్సర్, డాక్టర్ నాగేంద్ర, కుమార్, మధు, షఫి, తదితరులు పాల్గొన్నారు.

## రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య



వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

**గుత్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** గుత్తి జిఆర్‌పి పరిధిలోని జక్కలచెరువు సమీపంలో గురువారం సుబ్రమణ్యం (45) అనే వ్యక్తి రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యాడికి మండలం చందన గ్రామానికి చెందిన ఇతను లారీ డ్రైవర్‌గా జీవనం సాగించేవాడు. ఇటీవల మద్యానికి బానిసై కుటుంబీకులతో గొడవపడేవాడు. మృతునికి భార్య, ఇద్దరు సంతానం వున్నారు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**విడవనకల్లు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చంద్రబాబునాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు సర్పంచు బోయ చంద్రశేఖర్, టిడిపి మండల కన్వీనర్ బీడీగిడ్డి మారయ్య, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వృద్ధులు, నిరాశ్రయులకు అన్నదానం

**ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** పట్టణంలోని గవిమఠం, ప్రధాన రోడ్లు తదితర ప్రాంతాల్లో ఉంటున్న వృద్ధులు, నిరాశ్రయులకు ఏఐఎస్‌ఏ జిల్లా నాయకులు మంజునాథ్ గురువారం అన్నదానం నిర్వహించారు. తన సోదరి అఖిల పుట్టినరోజును పురస్కరించుకొని తోటి వారికి చేతనైనంత సేవ చేయాలన్న ఉద్దేశంతో సోదరితో కలిసి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. కష్టాల్లో ఉన్న వారికి సహాయ పడాలన్న గుణాన్ని ప్రతిఒక్కరూ కలిగి ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఏ నాయకులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

